మీరు తాత్కాలికంగా పనిచేయుటకు లేదా చదువుకొనుటకు అమెరికా వస్తున్నారా ?

అమెరికాలో మీ మనుగడ ఆసక్తికరంగా మరియు లాభదాయకంగా ఉంటుందని మాకు నమ్మకం ఉంది. కానీ మీకు ఏవైనా సమస్యలు ఎదురైతే ఇక్కడ మీకు హక్కులు ఉన్నాయి. సహాయం దొరుకుతుంది.

మీ హక్కులు :

- మిమ్ములను బాగా చూసుకొని సరియైన జీతం ఇవ్వాలి.
- మీ ఇష్టానికి వ్యతిరేకంగా మిమ్మల్ని ఉద్యోగంలో ఉంచకూడదు.
- మీ పాస్‌పోర్ట్ మరియు మీకు సంబంధించిన దస్తావేజులు మీ దగ్గరే ఉండాలి.
- మీ పట్ల జరిగే అన్యాయాన్ని ప్రతీకారంగా లేకుండా నివేదించగలగాలి.
- యూనియన్ల నుండి ఇమిగ్రింట్ మరియు కార్మిక చట్టసంఘాలనుండి సహాయం అభ్యర్థించవచ్చు.
- అమెరికా న్యాయస్థానాలలో న్యాయంకోసం ఆశ్రయించవచ్చు.

ఈ హక్కులు మరియు అన్నియు ఈ కరపత్రంలో వివరించబడినది.

మీ హక్కులను ఎవరైనా అతిక్రమించినట్లయితే ఈ టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోను చేయండి.

నేషనల్ హ్యూమన్ ట్రాఫికింగ్ రిసోర్స్ సెంటర్ 1-888-373-7888 (24 గంటలు)

(ప్రభుత్వేతర సంస్థ ద్వారా నడుపబడుచున్నది)

ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్ అండ్ వర్కర్ ఎక్స్‌ప్లోయిటేషన్ టాస్క్ ఫోర్స్ కంప్లైంట్ లైన్

1-888-428-7581

(అమెరికన్ ప్రభుత్వం న్యాయశాఖచే నడుపబడుచున్నది)

(సోమ - శుక్ర) ఉదయం 9-00 గంటల నుండి సాయంత్రం 5 గంటలు

ఈస్టన్ టైమ్

మీకేదైన ప్రమాదము ఉన్నట్లయితే 911 కు ఫోనుచేయండి

మీ హక్కుల వివరాలకు మరియు సరియైన వేతన వివరాలకై ఈ కరపత్రములోని 5వ పేజీని చదవండి.

మీ సమ్మతి భిన్నంగా మీరుచేసే ఉద్యోగానికి సంబంధించిన మీ హక్కుల వివరాలకై ఈ కరపత్రములో 7వ పేజీని చదవండి.

అమెరికా ఫెడరల్ చట్టం, పబ్లిక్ చట్టం 110-457
ప్రకారము ఈ కరపత్రం రూపొందించబడినది.
అమెరికాకు వచ్చు పౌరులందరూ హోదా పొందుటకై
ప్రతిష్టాత్మకమైన ఈ చట్ట నియమానికై అమెరికన్
ప్రభుత్వంచే ఈ కరపత్రం జారీచేయబడినది.
హ్యూమన్ ట్రాఫికింగ్ చేసేవారిపై మరియు కార్మిక చట్టాలను
అతిక్రమించే వారిపై కఠినమైన చర్యలు తీసుకొనుటకు
అమెరికా ప్రభుత్వము సంకల్పించుకొన్నది.

గుర్తుంచుకోండి !!

మిమ్ములని మీరు కాపాడుకొనే విధానాలు :

- మీ పాస్‌పోర్టుని సురక్షితంగా, మరియు అందుబాటులో ఎల్లప్పుడూ పెట్టుకోండి.
- మీ పాస్‌పోర్టు, వీసా మరియు ఉద్యోగ సంబంధిత కాగితాలు కాపీ తీయించి మీ స్వదేశీ బంధువులు లేక మిత్రుల వద్ద ఉంచండి.
- మీ స్వదేశ ఎంబసీ ఫోన్ నెంబరు ఎల్లప్పుడు మీ దగ్గర పెట్టుకోండి.
- మీరు అమెరికాలో ఉన్నప్పుడు ఈ కరపత్రాన్ని వీక్షించుటకు ఎల్లప్పుడు మీ అందుబాటులో ఉంచుకోండి
- మీరు ఎన్ని గంటలు, రోజులు పనిచేసారో మరియు మీకు ఎంతవేతనం వచ్చిందో, ఏరోజున ఎంత జీతం పుచ్చుకొన్నారో అన్నింటినీ లిఖిత పూర్వకంగా నమోదు చేసుకొనండి.
- మీకు సహాయము అవసరమైన ఎడల ఈ టోల్‌ఫ్రీ నెంబర్లకు ఫోను చేయండి.

నేషనల్ హ్యూమన్ ట్రాఫికింగ్ రీసోర్స్ సెంటర్ 1-888-373-7888 (24 గంటలు) లేదా ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్ అండ్ వర్కర్ ఎక్స్‌ప్లోయిటేషన్ టాస్క్‌ఫోర్స్ కంప్లెయింట్ లైన్ 1-888-428-7581 (సోమ - శుక్ర) ఉదయం 9-00 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు ఈస్టర్న్ స్టాండర్డ్ టైమ్

నాన్ ఇమిగ్రంట్ వీసా పద్ధతి యొక్క పర్యవలోకనం

నాన్ ఇమిగ్రంట్ వీసా అనగానేమి ?

నాన్ ఇమిగ్రంట్ వీసా అనగా అమెరికాకు ప్రత్యేక కారణముకోసం వెళ్ళేందుకు జనులకి ఆ ప్రభుత్వం ఇచ్చేపత్రం ఉదా :- చదువుటకు, ఉద్యోగం చేయుటకు

నాన్ ఇమిగ్రంట్ వీసా పద్ధతిలో రెండు ముఖ్యమైనవి :

1. వీసా కొరకు దేశంలో సరియైన అమెరికన్ ఎంబసీలోగాని కాన్సులేటులోగానీ ముందుగా దరఖాస్తు చేసుకొనవలెను.
2. అమెరికా చేరగానే అక్కడ ఆఫీసరుకు వీసా చూపించవలెను.

నా దస్తావేజులలో ముఖ్యమైనవి ఏవి ?

1. వీసా పాస్‌పోర్టులో ఒక పేజీలో ఉంటుంది. దీనిలో మీ ఫోటో, గడువుతేదీ ఉంటాయి. గడువు తేది దాటిపోతే అమెరికా వెళ్ళలేరు. అమెరికాకి వెళ్ళాలంటే వీసా మరల తీసుకోవాల్సి ఉంటుంది.

- మీ ఉద్యోగానికి సంబంధించిన వీసా అయితే, వీసా మీద మిమ్మల్ని అమెరికాకు తీసుకొచ్చే కంపెనీ పేరు ఉంటుంది.
- మీది పరిమితి ఉద్యోగ వీసా అయితే, మీ కంపెనీను మీరు ఎంచుకొనే అధికారం ఉండదు. మీ వీసా దరఖాస్తుమీద రాసిన కంపెనీకు మాత్రమే మీరు పనిచేయవచ్చు. చాలా అరుదైన సందర్భాలలో మాత్రమే కంపెనీ మారెందుకు మీకు అవకాశం ఉంటుంది.
- కానీ దీని అర్థం మీ యజమాని మీకు అన్యాయం చేస్తున్నా అక్కడే పనిచెయ్యమని కాదు.

2. ఐ-94 కార్డు : ఈ తెల్లకార్డు మీరు అమెరికాలోనికి ప్రవేశించగానే ఇచ్చెదరు. ఈ కార్డు మీరు అమెరికాలో ఎంతకాలం ఉండవచ్చునో తెలుపుతుంది. ఇది మాత్రం పోగొట్టుకొనవద్దు !

నజరానా : మీరు అమెరికా వెళ్ళేముందు అవశ్యకమైన దస్తావేజులను ముఖ్యంగా పాస్‌పోర్టు, వీసా, మీ కాంట్రాక్టులను 2 కాపీలు తీయించండి. ఒక కాపీ మీ స్వదేశంలో నమ్మకస్తుల దగ్గర ఉంచండి. మీరు అమెరికా చేరగానే మీ ఐ-94ని కూడా ఒక కాపీ తీసి ఉంచుకోండి. మీ దస్తావేజులను భద్రంగా దాయండి.

నజరానా : మీరు అమెరికా చేరగానే మీ పాస్‌పోర్టు, ఇతర దస్తావేజులు మీకు అందుబాటైన సురక్షితమైన చోటులో భద్రపరచండి. మీ యజమాని మీ పాస్‌పోర్టుని మీ దగ్గరనుండి తీసుకొనడం చట్టబద్ధంకాదు.

అమెరికాలో మీ పనిచోట మీకు ఉన్న హక్కులు

మీరు తీసుకొన్న వీసా రకమును నిర్ణీతమైన అనేక రక్షణలు ఉంటాయి అవి వీసాకోవని బట్టి క్రింద చెప్పబడి ఉన్నవి

ఎ-3, జి-5 మరియు బి-1 ఉద్యోగ వీసాలు

● మీరు కనుక ఒక దౌత్యవేత్త దగ్గర పనిచేస్తున్నట్లయితే (ఎ-3 వీసా), అంతర్జాతీయ సంస్థకు ప్రతినిధి అయినట్లయితే (జి-5 వీసా) లేక బి-1 వీసా అందుకున్న ఉద్యోగి అయితే, మీ యజమాని మీతో చేసుకొనే ఒప్పందం అమెరికా చట్టాన్ని అచరించేదిగా ఉండాలి.

● మీ ఒప్పందం ఈ క్రింది నియమాలను పొందుపరచాలి :

- మీ యజమాని మీ పాస్‌పోర్టు, ఒప్పందానికి సంబంధించిన కాగితాలు మీ వ్యక్తిగత ఆస్థులను తాను తీసుకోకుండా ఉండే ఒప్పందం.
- మీ యజమాని అమెరికాలోని అన్ని చట్టాలను పాటించెదనని ఒప్పంద పత్రం
- మీరు పనిచేసే దానికి మొత్తం జీతం ఎంత ముడుతుంది, ఎన్ని సార్లుగా ముడుతుంది అన్నదానికి వివరణ.
- మీ విధి నిర్వహణలు ఏమిటి ? వారానికి పనిచేయాల్సిన గంటలు, సెలవులు, అనారోగ్యానికి సెలవులు, వినోదానికి తీసుకొనే సెలవులు అన్నింటి యొక్క వివరణ.

● ఒప్పందంలోని విషయాలన్ని అర్థమయ్యాయా లేదా అని చూసుకోండి ఒప్పందం రాసిన బాషమీకు అర్థంకాకపోతే, ఆ భాష తెలిసిన ఒక నమ్మకస్తుడిని ఆ ఒప్పందాన్ని చదివి మీకు అర్థమయ్యే భాషలో వివరించమనండి. మీకు అర్థం కాని ఎడల ఎందులోను సంతకం చేయకండి.

● మీరు వీసాకు ధరఖాస్తు చేసినప్పుడు, అమెరికాకు చెందిన కాన్సులర్ ఆఫీసరు మిమ్ములను కలసి మీ ఒప్పందం అమెరికా చట్టాలని ఆచరిస్తోందా అని కన్నుకొంటారు. మీ సందేహాలను ఆఫీసరును అడగటానికి మొహమాట పడవద్దు. మీరు కాన్సులర్ ఆఫీసరును కలిసేటప్పుడు మీ యజమాని మీ వెంట ఉండకూడదు.

● మీ హక్కులను అతిక్రమించే ఒప్పందం మీద మీరు సంతకం పెట్టినా లేక మీ ఒప్పందానికి విరుద్దంగా మీ యజమాని ప్రవర్తించిన యెడల వెంటనే ఈ కరపత్రంలో ఇచ్చిన ఫోన్ నంబర్లకు ఫోనుచేయండి. ఇది మీకు ఈ పరిస్థితిలో మీ హక్కులను వివరించే లాయరును కనుగొనటానికి ఉపయోగపడుతుంది.

విశిష్టమైన వృత్తిలో సేవలు ప్రదర్శించడానికి హెచ్1-బి మరియు హెచ్1-బి1 వీసాలు.

● మీరు కనుక ఏదైన ప్రత్యేకమైన వృత్తిలో సేవలు అందించడానికి లేక ఫ్యాషన్ మోడల్‌గా అమెరికా వస్తున్నట్లయితే మీకు సంబంధించిన హక్కులకోసం మీ యజమానులను మారే అర్హత కోసం ఈ క్రింది వెబ్‌సైట్‌ను దర్శించండి. www.travel.state.gov.

హెచ్-2ఎ తాత్కాలిక వ్యవసాయదారునికి వీసా

- మీరు కనుక తాత్కలికమైన వ్యవసాయదారుడైతే మీ పనికి సంబంధించిన వర్ణణ మొత్తం లిఖితపూర్వకంగా మీ పనిలో మొదటి రోజుకు ముందే మీకు అప్పచెప్పాలి. ఈ దస్తావేజులో మీ జీతభత్యములు నివాసము, పనివేళలు, రవాణా వగైరా అన్నిటికి సంబంధించిన విషయములను పొందుపరచాలి.

● ప్రభుత్వం నిర్ణయించిన వేతనం లేక అంతకంటే ఎక్కువ జీతానికి మీరు అర్హులు. ఈ వేతనం మీకు గంటచొప్పున చెల్లించినా, మొత్తం ఒక్కసారి చెల్లించినా వర్తిస్తుంది.

● మీ స్వదేశంలో మీరు అమెరికా సోషల్ సెక్యూరిటీ పన్నులు గాని లేబర్ రెక్యూటర్‌కు ఫీజులు గాని కట్టనవసరం లేదు.

● మీ యజమాని మీకు శుభ్రమైన సురక్షితమైన నివాసమును అదనపు భారం లేకుండా అందచేయాలి.

● ఒప్పంద కాలంలో సగం పూర్తి అయిన తరువాత మీ యజమాని మీరు మీ స్వదేశంనుండి ఉద్యోగం చేసే స్థలానికి రావడానికి అయిన ప్రయాణపు చార్జీలను మీకు తిరిగి ఇచ్చి వేయాలి మీ ఒప్పందం పూర్తి అయిన తరువాత మీరు మీ స్వదేశానికి తిరిగి వెళ్ళిపోవడానికి అయ్యే ప్రయాణపు ఖర్చులు మొత్తం యజమాని మీకు అందజేయాలి.

● మీ గడువు కాలంలో మొదటి సగంలో మిమ్మల్ని ఒక అమెరికా ఉద్యోగస్థుడు మీ స్థానంలో చేరితేతప్ప ఒప్పందంలో ఉన్న గడువు కాలంలో కనీసం మూడువంతుల కాలం ఖచ్చితంగా పనిచేయడానికి మీరు అర్హులు.

హెచ్-2బి తాత్కాలక వ్యవసాయదారులు కాని వారి వీసాలు

● మీరు కనుక తాత్కాలిక వ్యవసాయదారుడు కాని ఉద్యోగి అయితే, ప్రభుత్వం ఇచ్చే కనీసవేతనం అంత లేక అంతకంటే ఎక్కువ జీతానికి అర్హులు. ఈ వేతనం మీకు గంట చొప్పున చెల్లించినా మొత్తం ఒక్కసారి చెల్లించినా వర్తిస్తుంది.

● మీ ఒప్పందం అయిపోయే లోపల మీ పని అయిపోయి తిరిగి వెళ్ళిపోవాల్సి వచ్చినా, పనిలో మీరు ప్రదర్శించే సమర్ధత కాకుండా వేరే కారణాల వల్ల మిమ్మల్ని తీసేయవలసి వచ్చినా మీరు స్వదేశానికి తిరిగి వెళ్ళిపోడానికి అయ్యే ఖర్చు మొత్తం యజమాని భరించాల్సి ఉంటుంది.

● ఆ ప్రాంతంలో అదే రకమైన ఉద్యోగం చేసే అమెరికా పౌరులకి వర్తించే నియమ నిబంధనములే మీకూ వర్తిస్తాయి.

● మీ స్వదేశంలో గల లేబర్ రెక్యూటర్‌కు మీరు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.

జె - 1 ఎక్స్‌చేంజ్ విసిటర్ వీసా

మీ ఎక్స్‌చేంజ్ కార్యక్రమాన్ని అమెరికా ప్రభుత్వం ప్రాయోజిస్తే తప్ప మీ కార్యక్రమం యొక్క వ్యవధి, కనీసం 3 వారాలు ఉండాలి. ఫారం డిఎస్-2019 అనేది జె-1 వీసా కు ధరఖాస్తు చేసేప్పుడు నింపే ప్రాథమిక పత్రం. ఇందులో ఈ కార్యక్రమం ఏ కోవలోనికి చెందేది మరియు కార్యక్రమం జరుగు తేదీలు ఉంటాయి. మీరు ఎక్స్‌చేంజ్ కార్యక్రమమునకు వచ్చే కోవను బట్టి వాటికి కావలసిన అదనపు దస్తావేజులు మరియు కాంట్రాక్టులు ఉంటాయి.

● మీ సమర్పకుని ప్రకటనలు ఖచ్చితంగా మరియు ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఖర్చులు, నిబంధనలు మరియు ఆంక్షలు వివరించే విధంగా ఉండాలి. మీ సమర్పకులు మీకు తగిన శిక్షణ ఇచ్చి, తరువాత ఈ క్రింది విషయముల గురించి మరింత సమాచారము అందించాలి.

- జె-1 కార్యక్రమము మరియు మీరు పాల్గొనే నిర్ధిష్టమైన కార్యక్రమము యొక్క వర్ణన మరియు ఆంక్షలు.

- అమెరికా ప్రయాణం మరియు అక్కడ ప్రవేశించడం
- నివాసం
- జీతాలు మరియు అక్కడ ఉండటానికి, ఆరోగ్యానికి, భీమాలకు అయ్యే ఖర్చులు.
- అమెరికాలో జీవనం మరియు అలవాట్లు
- అక్కడి వనరులు
- మీ సమర్పకుని చిరునామా మరియు అమెరికాలో మీ బాధ్యత తీసుకొనే వారి పేరు, ఫోను నంబరు.
- స్టేట్ డిపార్ట్‌మెంట్ వారి ఎక్స్‌చేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ సర్వీసులకు చిరునామా మరియు వారి ఇతర వివరములు.
- ఎక్స్‌చేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ సర్వీసుల యొక్క కరపత్రము.

● మీరు గనుక వేసవి కాలంలో పనిచేసే కార్యక్రమము ద్వారా అమెరికా వెళ్తూ, ముందు ఉద్యోగం లేకుండా అక్కడకు వెళ్ళి, వెళ్ళిన వారంరోజుల తరువాత కూడా ఉద్యోగం దొరకకపోతే మీ సమర్పకుడు మీరు ఉద్యోగం చూసుకోవడంలో సహాయపడి మరియు అక్కడ మీకు వచ్చే జీతభత్యాలు అమెరికన్ పౌరులతో సమానంగా జీతాలు ఉన్నాయా అనికూడా చూచుకోవాలి.

● మీరు అమెరికాలో శిక్షణలేక ఇంటర్న్‌గా జె-1 వీసా మీద వెళ్తుంటే :
- మీ సమర్పకుడు మిమ్మల్ని తప్పకుండా ఎదురుగా గానీ, ఫోనులో గానీ వెబ్‌కెమరాలో గానీ ముఖాముఖి చెయ్యాలి.
- మీ సమర్పకుడు మీరు వీసా దస్తావేజులు ధరఖాస్తు చేసేముందుగానే మీ శిక్షణ / ఇంటర్న్‌షిప్ ప్రణాళిక తయారు చేయాలి.
- మీ సమర్పకుడు మీకు అయ్యే ఖర్చులు, కట్టాల్సిన ఫీజులు, రోజువారి ఖర్చులు అన్నిటికి ఒక వ్రాతపూర్వకమైన వాంగ్మూలం ఇవ్వాలి.
- మీ శిక్షణ / ఇంటర్న్‌షిప్ వారానికి కనీసం 32 గంటలు ఉండాలి.
- మీ శిక్షణ / ఇంటర్న్‌షిప్ గనుక వ్యవసాయంలో అయితే, మీరు పనిచేసే పరిస్థితులు, జీతాలు అక్కడ వ్యవసాయకుల వలనే ఉండాలి.

● మీ సమర్పకుడు మీకు ఆరోగ్యభీమా ఖచ్చితంగా ఉందని చూసుకోవాలి. కానీ ఈ భీమాకు అయ్యే ఖర్చులు మీ సమర్పకుడు పెట్టుకోనవసరం లేదు.

● మీరు అమెరికాలో పనిచేస్తున్నప్పుడు మీరు సోషల్ సెక్యూరిటీ నంబరు కోసం దరఖాస్తు చేసి తెచ్చుకోవాలి. మీ యజమాని మీ పన్నులు కట్టేప్పుడు ఈ నంబరు ఉపయోగించాలి.

● మీరు మీ వెంట మీ భార్య / భర్తను మీ మైనరు పిల్లలను జె-2 వీసా మీద తెచ్చుకుంటున్నట్లయితే, మీ జీతం అందరినీ సాకడానికి సరిపోకపోతేనే మీ భాగస్వామికి పనిచేసే అధికారం ఉంటుంది.

వీసాలో విభాగాల గురించి, అమెరికా వెళ్ళేందుకు పాటించే పద్ధతుల గురించి తెలుసుకోవాలంటే ఈ క్రింది వెబ్‌సైట్ దర్శించండి.

www.travel.state.gov.

మీరు ఏ వీసా విభాగంలో ఉన్నామీకు ఉండే హక్కులు

మీ వీసా విభాగం మీద ఆధారపడని హక్కులు అనేకం మీకు ఉంటాయి. ఈ హక్కులలో ఏ ఒక్కటి అతిక్రమింపబడినా మీరు ప్రభుత్వ ఏజెన్సీలకు మీ నివేదిక సమర్పింపవచ్చు చాలా సందర్భాలలో, మీరు శిక్షింపబడతారని భయం లేకుండా మీ నష్టాలను పూడ్చడానికి వారిపై లాస్యూట్ కూడా వేయవచ్చు.

1. మీ మీద ఎవరూ ప్రతికారం తీసుకోరాదనే హక్కు

● మీ యజమాని గనుక మిమ్మల్ని శిక్షించదలచటం అనేది చట్టానికి వ్యతిరేకం. ఉదాహరణకి మీరు మీ హక్కులు ఉపయోగించుకున్నప్పుడు మిమ్మల్ని పోలీసులకి పటిస్తాననటం లేక ఇమిగ్రేషన్ వారికి అప్పగిస్తానని బెదిరించటం చాలా తప్పు. మీ యజమాని ఏ సమయంలోనైనా బెదిరిస్తే వెంటనే సహాయం పొందండి. ఈ రక్షణయే ముఖ్యమని ఎప్పుడు గుర్తుంచుకోండి !

2. వేతనం తీసుకొనే వాక్కు

● మీరు పనిచేసిన మొత్తానికి, అమెరికా పౌరులకి ఇచ్చే వేతనమే మీకు రావాలి.

ప్రభుత్వం ప్రకారం గంటకి కనీసం $6.55 జూలై 24 2009 మొదలుకొని గంటకి $7.25 అమెరికన్ పౌరులకి ఇచ్చినట్లే మీకు వస్తాయి. క్రిందివి కూడా జాగ్రత్తగా చూసుకోండి.

- మీరు పనిచేసే రాష్ట్రంలో కనీస వేతనం ఎంత ఎక్కువ ఉంటే మీరు కూడా అంత తీసుకొనే హక్కు ఉంది.

- మీ ఉద్యోగానికి సంబంధించిన కాంట్రాక్టు కూడా జాగ్రత్తగా పరిశీలించండి. దీని మూలంగా మీ యజమాని ఎక్కువ రావాల్సివస్తే తప్పకుండా ఇస్తారు.

● అమెరికాలో ఉద్యోగాలు చేసే చాలా మందికి వారానికి 40 గంటల కన్నా ఎక్కువ పనిచేస్తే, ఎక్కువచేసిన ప్రతి గంటకి మీకు మామూలుగా వచ్చేదానికంటే 1 1/2 సారి ఇవ్వాలి. ఉదాహరణకు మీకు మామూలుగా గంటకి $10 వచ్చేట్లయితే వారానికి చేయాల్సిన 40 గంటల తరువాత పనిచేసిన ప్రతి గంటకి $15 ఇవ్వాలి.

● మీ యజమాని కనుక మీ పేచెక్‌లో కొంచెం భాగం తీసుకొన్నదానిని డిడక్షన్ (మినహాయింపు) అంటారు. ఈ మినహాయింపులు కనుక మీకు న్యాయంగా రావాలసిన దానిని బాగా తగ్గించివేస్తే అది చట్టరిత్యానేరం ఉదాహరణకి మీ యజమాని మీ నివాసానికి (కొన్ని వీసా విభాగాలలో నివాసము ఉచితంగా ఇస్తారు), యూనిఫారములకి, మీ క్షేమానికి కావలసిన పరికరాలకు, మిమ్మల్ని తీసుకొన్నందుకు ఫీజులు వంటి వానికి మినహాయింపులు చేయరాదు.

నజరానా : మీరు ఎన్నిగంటలు పనిచేసారో అన్నిటికి లిఖిత పూర్వకంగా నమోదు చేసుకోవాలి. ఒక పుస్తకంలో ఎన్ని రోజులు ఎన్నిగంటలు పనిచేసారో, ఎంత జీతం వచ్చిందో, ఏరోజున జీతం పుచ్చుకొన్నారో, మీ పేచెక్‌లో ఎన్ని మినహాయింపులు జరగడానికి గల కారణాలు అన్ని జాగ్రత్తగా ఉంచుకోండి.

3. మీ పట్ల విచక్షణా రహితంగా ప్రవర్తించడానికి ఎవరికీ హక్కులేదు

- ఒక ఉద్యోగస్తునిగా మీ వాచకం, జాతి, దేశము, రంగు, మతము, వికలాంగము వీటి మూలంగా మీపట్ల విచక్షణ ప్రదర్శించడానికి హక్కులేదు.
- ఒకే పనిచేసేవారికి యజమాని ఒకే రకమైన జీతం ఇవ్వాలి యజమాని ఉద్యోగస్తుని వాచకం,జాతి, దేశము, రంగు, మతము వికలాంగము లాంటిది పట్టించుకోకుండా ప్రతి ఒక్కరికి సమానమైన ఉద్యోగ ఆవకాశములు ఇవ్వాలి.
- వ్యాపారానికి అవసరమైన సమయము కానప్పుడు మీ యజమాని మిమ్మల్ని ఇంగ్లీషు మాత్రమే మాట్లాడాలని ఆంక్షలు విధించరాదు.

4. పనిచేసే ఆడవారిగా మీకు ఉండే హక్కులు

- మీరు ఆడవారైనందుకానీ లేక గర్భవతి అయినందుకానీ మీ యజమాని మిమ్మల్ని వేరేగా లేక చెడుగా చూడకూడదు. లింగ విచక్షత అంటే- ఇది లైంగికంగా మీ పట్ల విచక్షణ చూపించడం మీరు ఆడవారైనను మగవారైనను మీ యజమాని మిమ్మల్ని లైంగికంగా బాధపెట్టకూడదు. మీ యజమాని ఈ క్రింది వానిని అసలు చేయకూడదు.
- మిమ్మల్ని శృంగార పరమైన పనులు చేయమనడం
- మిమ్మల్ని అసహ్యమైన రీతిలో ముట్టుకోవడం
- శృంగార పరమైన లేక అభ్యంతరకరమైన వాఖ్యానాలు మీ గురించి అనడం లేక అరవడం

5. ఆరోగ్యమైన, సురక్షితమైన స్థలంలో పనిచేయడం మీ హక్కు

● ఉద్యోగులందరూ ఆరోగ్యమైన క్షేమమైన వాతావరణంలో పనిచేయడం వారి హక్కు.
- ఇళ్ళు: మీ యజమాని గనుక మీకు ఉండటానికి ఇల్లు ఇస్తే అది శుభ్రంగా సురక్షితంగా, పక్కాగా ఉండాలి.
- బాత్‌రూమ్‌లు (స్నానాలగది) : బాత్‌రూములు శుభ్రంగా అందుబాటులో ఉండాలి.
- మంచినీరు, మీరు కనుక పొలాలలో పనిచేస్తున్నట్లయితే చాలావరకు త్రాగడానికి, చేతులు కడుగుక్కోవడానికి శుభ్రమైన మంచినీరు అందుకోవడం మీ హక్కు.
- పనిచేసేచోట అనారోగ్యం లేక గాయం : మీరు గనుక పనిచేసే ప్రదేశంలో గాయపడినా అనారోగ్యం పాలైనా వెంటనే తగిన వైద్య సహాయం అందాలి. చాలావరకు మీకు ఉచిత వైద్య సహాయం అందాలి. చాలావరకు మీకుఉచిత వైద్యచికిత్స, గాయపడటం ద్వారా పోయిన జీతంలో చాలా భాగానికి మీరు అర్హులు.

● పురుగుల మందుల దగ్గర ప్రమాదకరమైన రసాయనాల దగ్గర మీరు పనిచేస్తున్నట్లయితే :
- రసాయనాలు పురుగుల మందులు ముట్టినాక మంచినీటితో చేతులు కడుక్కోవడం మీ హక్కు. పురుగుల మందుల నుండి భద్రతపై చేరిన మొదటి 5 రోజులలోనే శిక్షణ పొందడానికి మీరు అర్హులు.
- ప్రమాదాల నుండి తప్పించుకోవడానికి మీ యజమాని పురుగుల మందు ఎప్పుడు ఎక్కడ పిచికారి చేసారో చెప్పాలి. పురుగుల మందు పిచికారి చేసిన ప్రదేశంలో పనివారు, వేరేవారు అస్సలు ఉండకూడదు.

నజరానా : మీ యజమాని మీపట్ల చేసిన అభ్యంతకరమైన వ్యాక్య లేక చేష్టలను, అక్కడ ఎవరైనా సాక్షులు ఉంటే వారి పేర్లను వారి ఫోన్ నెంబర్లను జాగ్రత్తగా రాసుకోండి.

గమనిక : మీ యజమాని మీ వేతనాన్ని ఆపేసి, మీతో ఏదైన పనిచేయమని గానీ ఎక్కడికైనా వెళ్ళమని గానీ ఆఖరికి మీ స్వదేశానికైనా సరే వెళ్ళమని మిమ్మల్ని బలవంతం చేయకూడదు.

[redacted]

మీరు పురుగుల మందు కలిపేటప్పుడు గాని వేసేప్పుడు గానీ మీరు రక్షక కవచం (ఒళ్ళంతా కప్పే ముసుగులు గానీ, మాస్క్‌లు గానీ, శ్వాసకు సంబంధించినవి గానీ) వేసుకొన వలసివస్తే మీ యజమాని శుభ్రమైన, బాగా పనిచేస్తున్న పరికరాలు ఇవ్వాలి.

వైద్య అత్యవసరాలు :

– ఏదైనా అత్యవసరము ఉంటే 911 కు ఫోనుచేసి అంబులెన్స్‌కోసం అడగండి.

– చాలా సందర్భాలలో మీ ఖర్చులన్నీ యజమాని పెట్టుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఏదైనా అత్యవసరమైతే వెంటనే యజమానికి చెప్తే, ఆయన కావాల్సిన కాగితాలను ఏర్పాటుచేసుకొంటారు.

– మీరు వైద్యుడు దగ్గర గానీ హాస్పిటల్‌లో గానీ ఉన్నట్లయితే మీ గాయాలు లేక అనారోగ్యానికి సంబంధించిన కాగితాల కాపీలు అడిగి తీసుకోండి.

6. యూనియన్‌లో చేరి, ఏదైనా బేరం ఉంటే అందరూ కలసి చేసికొనే హక్కు మీకు ఉంటుంది.

అమెరికా చట్టం ప్రకారం చాలాకొద్ది మినహాయింపులు తప్ప, అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వారి ఇమిగ్రేషన్ స్థితి మీద ఆదారపడకుండా అందరూ ఒక యూనియన్ (కూటమి)లాగా ఏర్పడవచ్చు. ఇలా మీరు చేయడం మూలంగా మీ యజమాని మీపై ఎటువంటి కఠిన చర్యతీసుకొనే అధికారం లేదు. ఈ క్రిందివి మీరు చేయవచ్చు.

– వేరే ఉద్యోగులతో కలసి మీ జీతాలు, పనిచేసే పరిస్థితులు పెంచుమని అడగవచ్చు.

– బహిరంగ ప్రసంగాలకు, సదస్సులకు, ప్రదర్శనలకు వెళ్ళవచ్చు.

– యూనియన్‌లోగాని వేరే కార్మిక సంస్థలలో గానీ మీరు చేరవచ్చు.

7. చట్టప్రకారం మరిన్ని సంరక్షణలకు మీ హక్కు ఉంటుంది.

– ఈ కరపత్రంలోని ఫోను నంబర్లకు ఫోనుచేసి మీరు పనిచేస్తున్న రాష్ట్రంలో మీకున్న హక్కులు, సంస్థల వివరాలు కనుకొనవచ్చు.

8. మీరు ఉద్యోగం చేసే చోటులో పరిస్థితులు బాగోకపోతే మీకు ఆ ఉద్యోగం వదిలేసే హక్కు ఉంది.

● మీ యజమాని గనుక మిమ్మల్ని దూషిస్తున్నట్లయితే ఆ పనిలో మీరు ఉండనవసరం లేదు.

● మీ ఉద్యోగానికి సంబంధించిన వీసా మీద అమెరికా వచ్చి అక్కడ ఉద్యోగం మానేస్తే మీకు వీసా హోదా ఉండదు. కానీ మీరు తీసుకున్న వీసా రకాన్ని బట్టి మీరు మీ వీసా రకాన్ని లేక యజమానులని (ఎంప్లాయర్) మార్చుకొనవచ్చు.మీ న్యాయ సంబంధమైన హక్కును అనుసరించడానికి మీరు అమెరికాలో ఉండవచ్చు.

● మీరు ఉద్యోగంలో ఉన్నప్పుడే మీ యజమాని మీద పద్ధతి ప్రకారం ఫిర్యాదుచేయవచ్చు లేక కోర్టులో కేసు వేయవచ్చు. హక్కులు వినియోగించుకొనే ఉద్యోగులను యజమాని శిక్షించాలని ప్రయత్నిస్తే ఆ యజమానికి కఠినమైన జరిమానాల విధిస్తారు.

● మీ ప్రస్తుత యజమానితో మీకు సమస్యలు తలెత్తుతుంటే ఈ కరపత్రంలో ఫోన్ నంబర్లకి ఫోనుచేయండి. వారు స్థానిక సంస్థల వివరాలు మీకు తెలియజేస్తారు వారు మీకు ఉన్న దారులు మీకు తెలియజేస్తారు.

నజరానా : మీకు అమెరికాలో ఉన్న హక్కులను మీ నుంచి ఎవరూ దూరంచేయలేరు. మీకు సహాయం చేయడానికి కొన్ని వందల సంస్థలు ఉన్నాయి. మీ హక్కులను రక్షించుకొనడానికి భయపడవద్దు.

[redacted]

హ్యూమన్ ట్రాఫికింగ్

1. హ్యూమన్ ట్రాఫికింగ్ అనగా నేమి ?

అమెరికాలో పనిచేసే ఉద్యోగులకి దారుణమైన అనుభవం ఏదైన ఉన్నదంటే అదే హ్యైమన్ ట్రాఫికింగ్. ఈ హ్యూమన్ ట్రాఫికింగ్ అనేది ఎప్పుడైనా మీ ఇష్టానికి వ్యతిరేకంగా మిమ్మల్ని ఉద్యోగంలోకి తీసుకొన్నా మిమ్మల్ని బదిలీ చేసినా ఇది జరిగినట్లు. దీనిపూర్తి అర్థంకోసం www.travel.state.gov/g/tip ను, దర్శించండి. ఈ క్రింది చెప్పబడినవి హ్యూమన్ ట్రాఫికింగ్‌ను సూచించేకొన్ని సంకేతాలు.

ప్రమాదాలు మరియు భయాలు :

మీ యజమానులు లేక వారికి సహాయం చేసేవారు మిమ్మల్ని గానీ మీతోపాటు పనిచేసేవారికి గానీ ఉద్యోగం నుండి మాన్పించే ప్రయత్నంలో మిమ్మల్ని భయపెట్టాలని చూస్తారు.

ఉదాహరణకు :

- శారీరకంగా హింసించడం లేదా లైంగికంగా వేదించడం.
- శారీరకంగా హింసిస్తామని లేదా లైంగికంగా వేదిస్తామని బెదిరించడం.
- ఉద్యోగిని గదిలోపెట్టి తాళం వేయడం.
- ఉద్యోగి ఆ పని వదిలేయాలనుకున్నా, తనపట్ల జరిగే అన్యాయం గురించి అధికారులకు చెప్పాలనుకున్నా, తనకి గానీ తన కుటుంబానికి హాని తలపెడతానని బెదిరించడం.
- ఉద్యోగి ఆ పని వదిలేయాలనుకున్నా తనపట్ల జరిగే అన్యాయం గురించి అధికారాలకు చెప్పాలనుకున్నా, తనని స్వదేశానికి తిరిగి పంపి చేస్తాననిగానీ పోలీసులకి అప్పచెప్తానని గానీ బెదిరించడం.
- యజమాని లేదా యజమాని దగ్గర పనిచేసే వేరే ఉద్యోగులు కనుక అక్కడ పనిచేసే ఉద్యోగులు ఎవరైనా ఆ పనివదిలేయాలనుకున్న తన పట్ల జరిగే అన్యాయాన్ని గురించి అధికారులకు చెప్పాలనుకున్నా, తగిన సహాయం పొందాలనుకున్నా వారికి హాని తలపెట్టడం లేదా పారిపోవాలనుకున్న ఉద్యోగులను కనిపెట్టి వెనకకి తీసుకువస్తామని బెదిరించడం.

నియమాలు - నిబంధనలు :

మీరుకానీ మీ సహోద్యోగులు గానీ మీ పనిని వదలేయాలనుకొంటే, లేక మీ పట్ల జరుగుతున్న అన్యాయం గురించి అధికారులకు చెప్తే లేక ఏదైన సహాయం కోరితే మీ యజమానులు, వారికి సహాయపడువారు తమ నియమనిబంధనలను ఉపయోగించుకొని మిమ్మల్ని కష్టాలకు గురిచేస్తారు.

ఉదాహరణకు :

- పనిచేయు ప్రదేశాన్ని వదలటానికి వీలు లేదంటున్న నియమం లేదా మీరు పనిచేయునప్పుడు ఎక్కడికి వెళ్ళాలనేది గురించి కఠిన నియమాలు.
- మీ పాస్‌పోర్ట్, వీసా, జన్మనిర్ధారణ పత్రం మరియు ముఖ్యమైన పత్రాలను మీ దగ్గర ఉండకూడదని చెప్పేహక్కు లేదు.
- మీకు సరిపడ ఆహారం, నిద్ర, మందులు ఇవ్వననటం.
- మీ కుటుంబంతో గానీ, తోటి ఉద్యోగులతో గానీ, బయటివారితో గానీ మీరు మీ ఇష్టప్రకారం మాట్లాడటానికి ఒప్పుకోకపోవడం.

మోసాలు, అబద్దాలు

యజమానులు, వారికి సహాయపడేవారు కూడా మోసాలు అబద్దాలు ఉపయోగిస్తారు. ఉదాహరణకి :

● పనిచేసే వాతావరణం గురించి, నివాసం ఉండే వాతావరణం, జీతాల గురించి మీకు తప్పుడు ప్రమాణాలు.

● మీకు ఎలాంటి హక్కులు లేవనడం.

● మీరు గనుక సహాయం ఆర్ధించదలిస్తే మిమ్మల్ని ఎవరూ నమ్మరు, మీకు ఎలాంటి సహాయం దక్కదు అని చెప్పడం.

● మీ ఆనవాలు గురించి అబద్దాలు చెప్పమనడం.

2. ఇవన్నీ నాకు జరుగుతుంటే నేను ఏమి చెయ్యాలి ?

● మీకు గనుక వీటిలో ఏ ఒక్కటి జరిగినా లేదా ఏదైన ప్రమాదకరమైన పరిస్థితి ఎదురైన వెంటనే ఈ క్రింది నంబర్లకు ఫోను చేసి తగిన సహాయం పొందండి.

- 911
- 1-888-373-7888 (నేషనల్ హ్యూమన్ ట్రాఫికింగ్ రిసోర్స్ సెంటర్)
- 1-888-428-7581 (వర్మర్ ఎక్స్‌ప్లోయిటేషన్ టాస్క్ ఫోర్స్ కంప్లెయింట్ లైను)

మీరు మీకు దగ్గరిలోకి హ్యూమన్ ట్రాఫికింగ్ వల్ల బాధపడేవారిని అక్కడి ప్రాంతీయ సంస్థలకు పంపించడంలో సహాయ పడెదరు

● మీరు ఏదైనా ప్రమాదంలో ఉంటే వెంటనే పోలీసులతో మాట్లాడటానికి 911కు ఫోను చేయండి. పోలీసులు వచ్చాక ఈ కరపత్రం చూపించి మీకు జరిగిన అన్యాయాన్ని వివరించి చెప్పండి.

3. నాపట్ల జరిగే అన్యాయం గురించి ఫిర్యాదుచేస్తే నన్నునా స్వదేశానికి పంపించి వేస్తారా ?

అన్యాయం గురించి ఫిర్యాదు చేసిన వారిని రక్షించడానికి చాలా కార్యక్రమాలు ఉంటాయి. మీకు మీ ఇమిగ్రేషన్ గురించి ఏవైనా బెంగలు ఉన్నా సహాయం తీసుకోవడానికి, భయపడవద్దు. మీ యజమానితో పనిచేయని లాయరును సంప్రదించాలి. ఈ కరపత్రం మీద ఉన్న నంబర్లు మీకు లాయర్లు ఫోను నంబర్లకోసం వెదకటానికి సహకరిస్తాయి.

● మీరు గనుక ఈ హ్యూమన్ ట్రాఫికింగ్‌కు బాధితులు లేక ఏదైనా వేరే తీవ్రమైన అన్యాయానికి (ఉదా : మానభంగం లేక లైంగిక పరమైన వేదింపు) బాధితులైతే మీకు వేరే రకమైన నాన్- ఇమిగ్రంట్ వీసా ఉదా : టి-వీసా, (ట్రాఫికింగ్‌కు బాధితులు, యు-వీసా (వేరే నేర బాధితులు) ఇస్తారు. తమ ఇమిగ్రేషన్ హోదా గురించి భయపడే కొందరు, అన్యాయం బాధితులను రక్షించడానికే ఈ వీసాలు ఏర్పాటయ్యాయి. చాలా మందికి ఈ వీసాల గురించి తెలయదు. మీకు సహాయపడే వారికి ఈ వీసాల గురించి తెలుపండి.

4. హ్యూమన్ ట్రాఫికింగ్ బాధితులకి ఏ సేవలు ఉంటాయి ?

● ట్రాఫికింగ్‌కు మీరు అమెరికాలో కనుక బాధితులైతే మీకు కొన్ని అనుభోక్తాలు, సేవలు, ఫెడరల్ మరియు రాష్ట్ర కార్యక్రమాల ద్వారా ఇమిగ్రేషన్ తగ్గింపులు ఉంటాయి.

● చాలా సంస్థలు మీరు వైద్యసేవలు, మానసిక వైద్యసేవలు, నివాసం, దంత వైద్యసేవలు, ఇమిగ్రేషన్ మరియు ఇతర న్యాయ సంబంధమైన సేవలు, ఇతర ఉద్యోగాలు చూసుకొనడంలో సహాయాలు, బహిరంగ సేవలవంటి సేవలు అందుకోవడంలో సహాయపడతారు.

మీకు హక్కులను తెలుసుకోండి

మీకే సహాయము అవసరమైన ఎడల ఈ కరపత్రములోని నంబరుకు ఫోను చేయండి.

అమెరికాలో చదువుటకు లేక ఉద్యోగం చేయుట కొరకు మీరు తాత్కాలిక వీసాకు దరఖాస్తు చేసినందు మూలంగా మీకు ఈ కరపత్రము ఇవ్వబడుచున్నది. మీరు అమెరికా చేరిన తరువాత మీ హక్కులను అర్థము చేసుకొనుట కొరకు మీకు ఈ కరపత్రము ఇచ్చినాము. మీరు తాత్కాలికముగా అమెరికాలో ఉంటున్ననూ పనిచేయు ప్రదేశములలో అమెరికా పౌరులకు కల హక్కులు మీకునూ వర్తించును.
ఈ కరపత్రం మీరు పనిచేయుచున్న ప్రదేశంలో మీ ప్రాథమిక హక్కుల గురించి ఒక అవగాహన కలిగించును. మీ హక్కులను మీరు అర్థం చేసుకొనడం మూలంగా మీపై జరిగే అక్రమాల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకొనవచ్చును. అమెరికాలో ఈ కరపత్రాన్ని మీ దగ్గర ఉంచుకొనడం మూలంగా మీకు అవసరమైనప్పుడు ఉపయోగపడును.
అక్రమాలలోకెల్ల ఘోరమైన హ్యూమన్ ట్రాఫికింగ్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకొనుటకు ఈ కరపత్రం ఉపయోగపడుతుంది. హ్యూమన్ ట్రాఫికింగ్ అనేది ఒక రకమైన బానిసత్వం. ఒక యజమాని తన దగ్గర పనిచేస్తున్న ఉద్యోగులని శారీరకంగా కానీ మానసికంగా కానీ హింసించడం లేదా ఉద్యోగి పనిని వదిలి వెళ్ళలేని పరిస్థితి కలిగించడం లాంటివి హ్యూమన్ ట్రాఫికింగ్‌లో ఒక భాగం. ఇలాంటి ఒక బానిసత్వపు ఉద్యోగం మీరు చేస్తున్నారని అర్థం చేసుకొనడమే మిమ్మల్ని మీరు రక్షించుకొనడంలో మీరు వేసే మొదటి అడుగు.
మీరు అమెరికాకు వెళ్ళి అక్కడ మీ పనిలో సమస్యలు ఎదురైతే వెంటనే సహాయం పొందటానికి ప్రయత్నించండి. మీ యజమాని కనుక మీకు అమెరికాలో చట్టబద్దమైన హక్కులు లేవు అని అనినయెడల వారిని నమ్మవద్దు. మీ యజమాని వద్ద కంట్రాక్టరు వద్ద రెక్యూటర్ వద్ద చట్టబద్దమైన సలహాలు తీసుకోవద్దు. మీ తరపు లాయరు దగ్గర మాత్రమే చట్టబద్దమైన సలహాలు తీసుకోవచ్చు.
మీ హక్కులను ఎవరైనా అతిక్రమించుతున్నట్లు అనిపించినచో అదనపు సహాయంకోసం ఈ కరపత్రంలో కల స్థానిక సంస్థలను సంప్రదించవలెను. ఈ సంస్థలను సంప్రదించడానికి భయపడవద్దు. అవి ఉన్నది మీలాంటివారికి సహాయం చేయడానికే.

అన్ని చట్టబద్దమైన సలహాలు ఈ కరపత్రంలో ఉండక పోవచ్చు తాత్కాలికంగా పనిచేయుటకు లేక చదువుటకు అనేక రకాలైన వీసాలు ఉన్నవి. మీ వీసా గురించిన అదనపు సమాచారం గురించి కనుక్కోవడానికి భయపడవద్దు.

మీ హక్కులను ఎవరైనా అతిక్రమించినట్లయితే ఈ టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోను చేయండి.
నేషనల్ హ్యూమన్ ట్రాఫికింగ్ రిసోర్స్ సెంటర్ 1-888-373-7888 (24 గంటలు)
ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్ అండ్ వర్కర్ ఎక్స్‌ప్లోయిటేషన్ టాస్క్ ఫోర్స్ కంప్లెంట్ లైన్
1-888-428-7581
(సోమ - శుక్ర) ఉదయం 9-00 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు
ఈస్ట్రన్ టైమ్